క్లుప్తంగా

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



దుర్గాదేవిని దర్శించుకుంటున్న డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు

వేపాడ: మండలంలోని నీలకంఠరాజపురంలో దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద భక్తులకు మధ్యాహ్నం అన్నదానం చేశారు. డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు అమ్మవారిని దర్శించుకున్నారు.

విద్యా సామగ్రి పంపిణీ



విదార్థులకు నోటుబుక్స్, వాలీబాల్ కిట్ అందజేస్తున్న ఈశ్వరరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలం వెదుళ్లవలస గ్రామంలో 50 మంది విద్యార్థులకు అంబేడ్కర్ కాలనీకి చెందిన దళిత నాయకుడు ఎత్తుల ఈశ్వరరావు నోటు పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లు,వాలీబాల్‌కిట్ ఆదివారం అందజేశారు. అలాగే గ్రామంలోని చెన్న మల్లికార్జునస్వామి భజన గ్రూపు సభ్యులకు తు వ్వాళ్లు అందజేశారు. తన తల్లి వర్ధంతిని పురస్కరించుకుని సేవాకార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. యువకులు అజయ్, గౌరీశంకర్, గణేష్, హర్ష, చంటి పాల్గొన్నారు.

చీపురుపల్లి ఎంపీడీఓగా గిరిబాల

చీపురుపల్లి: మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎఫ్ఏసీ)గా జి.గిరిబాల ఆదివారం నియమితులయ్యారు. ఇక్కడ విధు లు నిర్వర్తిస్తున్న ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు రెండు నెలలు సెలవుపై విదేశాలకు వెళ్లారు. ఈ నే పథ్యంలో జిల్లా కేంద్రంలోని డీపీఆర్‌సీలో విధులు నిర్వర్తిస్తున్న గిరిబాలకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఎంపీడీఓగా జిల్లా అధికారులు నియమించారు.రామకృష్ణరాజు తిరిగి విధుల్లో చేరేంత వరకు గిరిబాల ఎంపీడీఓగా కొనసాగనున్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

బొండపల్లి: మండల వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం విజయనగరంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ చల్లా చలం నాయుడు, ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు ఆదివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశానికి మండలంలో పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు హాజరు కావాలని కోరారు.

అన్నదానం



గొట్లాంలో అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

బొండపల్లి: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గొట్లాం గ్రామంలోని బంగారమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఆదివారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తులతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 5 వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు వాడపల్లి కొండబాబు, వైస్ ఎంపీపీ మీసాల సరోజిని, గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ, నాయకులు గ్రామ పెద్దలు మీసాల తులసీరాం పాల్గొన్నారు. అలాగే అంబటివలసలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

ఉద్యోగ భద్రత కల్పించండి



వంశీకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

చీపురుపల్లి: గరివిడి పట్టణంలోని ఆర్ఎంఎం అండ్ ఆర్‌బీఎస్ఎస్ డీఎఫ్ఎన్ దాస్ పరిశ్రమకు అనుబంధంగా ఉన్న ఆక్సైడ్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆపరిశ్రమ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కోరింది. చీపురుపల్లిలోని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కార్యాలయంలో ఎంపీ తనయుడు వంశీకృష్ణకు ఆదివారం వారు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ గరివిడి డివిజన్ అధ్యక్షుడు అంబల్ల గౌరునాయుడు,కా ర్యదర్శి జంపన విశ్వనాథరాజు మాట్లాడుతూ ఆక్సైడ్ ప్లాంట్‌ను మూసివేస్తూ, 110 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు యాజమాన్యం నోటీసులు పంపించిందని చెప్పారు. అయితే అదే పరిశ్రమ యాజమాన్యానికి గరివిడి పరిసరాల్లో మోర్ ఫెర్రో అల్లాయిస్, రాధికా పా మాయిల్ కంపెనీతో పాటు మూడు మైన్లు కూడా ఉన్నాయని, వాటిలో ఈ కార్మికులకు అవ కాశం కల్పించే విధంగా చూడాలని కోరారు. కార్మిక సంఘం నాయకులు జి.ప్రసాద్, పి.అప్పారావు, పి.పాపినాయుడు, ఎస్.చిరంజీవి, కె.పైడిరాజు, బి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

బస్సుయాత్రకు తరలిరండి

- ఈనెల 27న గజపతినగరం చేరుకోనున్న ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక సాధికారత బస్సుయాత్ర
- అదే రోజు గజపతినగరంలో బహిరంగ సభ



దత్తిరాజేరు: సమావేశమైన జెడ్పీటీసీ రాజేశ్వరి, నాయకులు



గంట్యాడ: మాట్లాడుతున్న జెడ్పీటీసీ నరసింహమూర్తి, జైహింద్‌కుమార్

గంట్యాడ: ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక సాధికారత బస్సుయాత్ర 27వ తేదీన గజపతినగరం చేరుకోనుందని, బస్సు యాత్ర, బహిరంగ సభకు ప్రతీ గ్రామం నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్ పిలుపు నిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమం, జరిగిన అభివృద్ధి, సామాజిక న్యాయం గురించి బస్సుయాత్రలో భాగంగా నిర్వ హించే బహిరంగ సభలో మంత్రులు వివరిస్తారని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు రంధి రామునాయుడు, జేసీఎస్ కన్వీనర్ వెలగాడ రామసూర్యం, సీనియర్ నాయకులు ఎం.నారాయణమూర్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేద్దాం..

దత్తిరాజేరు: ఉత్తరాంధ్ర మంత్రుల బస్సుయాత్రలో భాగంగా నియోజకవర్గ కేంద్రం గజపతినగరంలో ఈనెల 27న నిర్వహించనున్న బహిరంగ సభకు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జెడ్పీటీసీ రాతు రాజేశ్వరి కోరారు. మండల కేంద్రంలో జేసీఎస్ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్రుడు నివాసం వద్ద మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్యనాయ కులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ప్రతీ గ్రామం నుంచి పార్టీ కార్యకర్తలు, ప్రజలు వచ్చేందుకు ఏర్పాట్లు చేయా లని సూచించారు. వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయు డు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు మండల శ్రీను, టెలీకాం బోర్డ్ మెంబర్ దత్తి చిరంజీవి పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయం



మహిళకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న నాయకులు

చీపురుపల్లిరూరల్: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు ఇప్పిలి అనంతం, ఇటకర్లపల్లి సర్పంచ్ మీసాల వెంకటరమణ అన్నారు. ఇటకర్లపల్లి పంచాయతీ పరిధి పోతాయ వలస గ్రామంలో ఆదివారం 'గడప గడపకు మన ప్రభు త్వం' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్, నాయకులు ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను ఆరా తీశారు. అర్హులందరికీ పథకాలు పారదర్శకంగా అందిస్తున్నామని చెప్పారు.గత టీడీపీ ప్రభుత్వ పాలనకు నేటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనకు మధ్య తేడాలను వివరించారు. సంక్షేమం, అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. స్థానిక నాయకుడు మీసాల రఘు, గ్రామపెద్దలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బస్ షెల్టర్ ప్రారంభం



అలమండలో బస్ షెల్టర్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీచైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కడుబండి



నారాయణపురంలో శ్రీకృష్ణుడి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జెడ్పీచైర్మన్,ఎమ్మెల్యే, తదితరులు

జామి: మండలంలోని అలమండ గ్రామంలో ఉప సర్పంచ్ లగుడు దేముడు వ్యాపార పరంగా తన గురువు బండారు కన్నయ్య జ్ఞాపకార్థం రూ.2.50 లక్షలతో నిర్మించిన బస్ షెల్టర్‌ను జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. ఉపసర్పంచ్‌ను జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం గ్రామంలో ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్నారు.

శ్రీ కృష్ణుడి విగ్రహావిష్కరణ

అలమండ పంచాయతీలోని నారాయణపురంలో గ్రామస్తులంతా కలిసి ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణపరమాత్ముడి విగ్రహాన్ని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి కాకర్లపూడి సూరిబాబురాజు, స్థానిక సర్పంచ్ కోట పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి



మహిళకు పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

శృంగవరపుకోట: రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబం ఆర్థికంగా ఎదగాలి, సంతోషంగా ఉండాలన్నదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమ ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చెప్పారు. ఆదివారం సాయంత్రం పెదఖండేపల్లి గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరిస్తూ...సీఎం జగన్ మోహన్‌రెడ్డి సందేశంలో కూడిన బ్రోచర్లను అందజేశారు. ప్రజల యోగక్షేమాలు, సమస్యలు తెలుసుకున్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఇచ్చే పౌష్టికాహారం నుంచి జగనన్న అమ్మ ఒడి, చేయూత, గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్యాకానుక, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, పెన్షన్లు, జగనన్న కాలనీలు, కులవృత్తుల వారికి ఆర్థికసాయం ఇలా అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం సీఎం జగన్ పని చేస్తున్నారని తెలిపారు. దళారీలు లేకుండా, పారదర్శకంగా అర్హులకు పథకాలు అందిస్తున్నామని చెప్పారు. లక్షల కోట్లు ప్రజాధనాన్ని లూటీ చేసిన పెత్తందారులైన ప్రతిపక్ష పార్టీల నాయకులు సిగ్గులేకుండా ఊళ్లలోకి వస్తున్నారన్నారు. వారిని నమ్మి మోసపోవద్దని సూచించారు. వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, జేసీఎస్ ఇన్‌చార్జి వి. సతీష్, కె.వెంకటరావు,రంధి అనంత్,కె.అప్పయ్య, పెదఖండేపల్లి గ్రామనాయకులు రంభ వెంకటరమణ, మేరపురెడ్డి చిన్న, సతీష్, వై.గణేష్, ఎం.రఘు, నేతేటి శివ, కె.జయశంకర్ మోపాడ కోటి, సీహెచ్. వెంకటరావు, అప్పలసత్యం, ఎం.బుజ్జి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన



చీపురుపల్లిలో సామూహిక కుంకుమార్చనలు చేస్తున్న మహిళలు



ఎల్.కోటలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

చీపురుపల్లి: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రధాన అర్చకులు ఆరవెల్లి రవిశర్మ ఆధ్వర్యంలో ఆదివారం విశేష పూజ లు నిర్వహించారు. అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మండపంలో మహిళలతో లక్ష సామూహిక కుంకుమార్చన పూజలు, చండీ హోమం చేశారు. దేవస్థానం కమిటీ చైర్మన్ ఇప్పిలి సూర్యప్రకాష్(గోవింద), వైస్ చైర్మన్ సూరు కుమార్, ఈఓ జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్.కోటలో..

లక్కవరపుకోట: స్థానిక సీతారామలక్ష్మణస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద ఆదివారం రాత్రి సామూహిక కుంకుమ పూజలు చేశారు.వేదపండితలు అక్కాజోష్యుల శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.





















